MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 246 | శుక్రవారం 27 జూన్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# టెక్నాలజీ ద్వారా జీరో క్రైం

- రాజకీయం ముసుగులో నేరాలు చేసేవాళ్ల ముసుగు తీస్తాం
- దేశంలో మోస్ట్ లివబుల్ సిటీ హైదరాబాద్
- అమరావతిలో ఏఐ, క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం
- సాంకేతికతతో పాటు సంఘవిద్రోహ శక్తులపై దృష్టి సారించాం
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశాం
- టెక్నాలజీ లేనప్పుడే తానేంటో చూపించాం

**అమరావతి**

ఐటీలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. దేశంలో మోస్ట్ లివబుల్ సిటీ హైదరాబాద్ అని వెల్లడించారు. అమరావతిలో ఏఐ, క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. సాంకేతికతతో పాటు సంఘవిద్రోహ శక్తులపై దృష్టి సారించామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. శుక్రవారం గుంటూరు జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. జిందాల్ ఫ్యాక్టరీ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండింగ్ - మిగతా3లో









## అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు
# సీఎం చంద్రబాబు కృషి

**స్పోర్ట్స్ అథారిటీకి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సహకరిస్తుంది**

**గత ఐదేళ్లలో క్రీడాకారులకు తీవ్ర అన్యాయం**

**శాప్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ కేశినేని చిన్ని, శాప్ ఛైర్మన్ రవినాయుడు**



**అంకుశం ప్రతినిధి విజయవాడ జూన్ 27**

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా క్రీడలు అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసి ముందుకు వెళ్తున్నారని ఏపీలో క్రీడల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విశేషమైన కృషి చేస్తుందని, దానిలో భాగంగా అమరావతి వేదికగా 2500 ఎకరాల్లో అత్యద్భుతమైన స్పోర్ట్స్ సిటీని నిర్మించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. శాప్ ఛైర్మన్ అధ్యక్షతన జరిగిన - మిగతా2లో

# గిన్నిస్ బుక్‌లోని బాబు మోసాలు, దుర్మార్గాలు

- ప్రజలకు ఎన్నికల వేళ హామీలను ఎంత తేలికగా ఇచ్చారో
- వాటిని అంతే తేలికగా ఇప్పుడు చంద్రబాబు కొట్టేస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి
- ఏడాదిలోనే ప్రజావ్యతిరేకతను కూటమి ప్రభుత్వం మూట



**అనంతపురం**

అబద్దాలను ప్రచారం చేయడంలో సీఎం చంద్రబాబును మించినవారు లేరని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. శింగనమల నియోజకవర్గంలో పార్టీ కార్యాలయం - మిగతా3లో


# కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదు

- గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపింది
- వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం
- విద్యుత్ చార్జీలపై మంత్రి గొట్టిపాటి క్లారిటీ



**విశాఖపట్నం**

కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నామని - మిగతా3లో



# ప్రపంచ పోలీసు క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపిక

- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా
- ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణం
- "పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది
- కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది

## బాల సంరక్షణ యోజన కింద
# రూ.10 లక్షల ఆర్థిక సాయం

**మిషన్ వాత్సల్య-పీఎం బాల సంరక్షణ యోజన-పీఎం కేర్ కింద ఈ చెక్కును అందజేత**

**ఈ విధంగా కేంద్రం ఆర్థిక సాయం చేయడం దేశంలోనే తొలిసారి.**

**సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా మిగతా డబ్బులు అందించినట్లు అధికారులు వెల్లడి**

**తూర్పుగోదావరి**

కొవిడ్ సమయంలో తల్లిదండ్రుల్ని కోల్పోయిన తూర్పుగోదావరి జిల్లా వాసికి కేంద్రం ఆర్థిక సాయం చేసింది. కొవ్వూరు మండలం దొమ్మేరుకు చెందిన సుమామణికి రూ.10 లక్షల చెక్కును ఏపీ భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి అందజేశారు. మిషన్ వాత్సల్య-పీఎం బాల సంరక్షణ యోజన-పీఎం కేర్ కింద ఈ చెక్కును అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ విధంగా కేంద్రం ఆర్థిక సాయం చేయడం దేశంలోనే తొలిసారి. మరో రూ.10 లక్షల వడ్డీ డబ్బులు - మిగతా3లో



# టెక్నాలజీ ద్వారా జీరో క్రైం..

-మొదటిపేజీ తరువాయి

అయ్యారు. సీఎంకు గుంటూరు జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆర్వీఆర్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ ఏఐ హ్యాకథాన్ నిర్వహించారు. హ్యాకథాన్ ల్యాబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే కృత్రిమ మేధ హ్యాకథాన్ ప్రారంభించారు. అయితే.. పోలీస్ ఏఐ హ్యాకథాన్ మూడు రోజుల పాటు జరగనుంది. పోలీస్ శాఖలో కృత్రిమ మేధ వినియోగంపై పలు ప్రదర్శనలు జరిగాయి. అనంతరం మీడియాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశామని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. టెక్నాలజీ లేనప్పుడే తానేంటో చూపించానని ఉద్ఘాటించారు. ఇప్పుడు టెక్నాలజీ ఉంది.. ఎవరైనా తప్పు చేస్తే ఏం చేయాలో చేసి చూపిస్తానని హెచ్చరించారు. పల్నాడులో ఏం జరిగిందో మీరు చూశారని తెలిపారు. తప్పు చేసి మళ్లీ బుకాయిస్తున్నారని జగన్‌పై మండిపడ్డారు. గంజాయి పండిస్తాం తమను అడగొద్దని అంటే తాటతీస్తానని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. తెనాలిలో రౌడీషీటర్లు, గంజాయి బ్యాచ్‌ని మాజీ సీఎం జగన్ పరామర్శించారని దుయ్యబట్టారు. గంజాయి బ్యాచ్ కోసం శాంతిభద్రతల సమస్య సృష్టిస్తే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. జగన్ తన బాబాయిని చంపి నా మీద నెపం మోపి నాటకాలు ఆడారని ధ్వజమెత్తారు సీఎం చంద్రబాబు. వివేకాది గుండెపోటు అని ప్రచారం చేసి పోస్టుమార్టం తర్వాత డ్రామా ఆడారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పోలీసులు అప్పుడు ఏమాయిపోయారని ప్రశ్నించారు. ఘోరాతి ఘోరంగా చంపినవాళ్లు రాజకీయాలకు అర్హులా అని నిలదీశారు. ఒకప్పుడు రౌడీల పక్కన నిలబడాలంటేనే రాజకీయ నేతలు సిగ్గుపడేవాళ్లని అన్నారు. ఇప్పుడు రౌడీలే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయం ముసుగులో నేరాలు చేసేవాళ్ల ముసుగు తీస్తామని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలో పోలీసులే చొరవ తీసుకోవాలని సూచించారు. సీబీఎన్ సీఎంగా ఉంటే క్రిమినల్స్‌కు చోటు ఉండదని స్పష్టం చేశారు. నేర నియంత్రణ అదుపులో ఉన్న రాష్ట్రాల్లోనే అభివృద్ధి సాధ్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.




గ్రీవెన్స్ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు

శనివారం నుంచి రెండు రోజులపాటు టీడీపీ కేంద్ర కార్యాలయానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారు. చంద్రబాబు రాక సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో భారీగా ఏర్పాట్లు చేపట్టారు. రేపు(శనివారం) పార్టీ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఎల్లుండి(ఆదివారం) ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చంద్రబాబు సమావేశం కానున్నారు. జూన్ 2వ తేదీ నుంచి ప్రజల్లోకి కూటమి నేతలు వెళ్లేలా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలు, రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు కూటమి నేతలు వివరించనున్నారు. ఈ కార్యచరణపై నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

టెక్నాలజీ ద్వారా జీరో క్రైం..

ర్యాపిడో వ్యవస్థాపకులు మన గుంటూరుకు చెందిన వారే. యాప్ ద్వారా ఆటోలను అనుసంధానం చేసి ప్రయాణ సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు అది బిలియన్ డాలర్ల కంపెనీ గా మారింది. వినూత్నంగా ఆలోచిస్తే ప్రపంచాన్ని శాసించే అవకాశం వస్తుంది. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చాం. టెక్నాలజీ ద్వారా జీరో క్రైం సాధ్యం. ఆడబిడ్డలను వేధిస్తే అదే వారికి చివరి రోజు కావాలి. వైఎస్ వివేకానందరెడ్డి హత్యలో అసలు విషయం గూగుల్ టేకౌట్ ద్వారా బయటికొచ్చింది. సాంకేతికత సరిగ్గా వినియోగించుకుంటే ఫలితాలు వస్తాయి. మాజీ సీఎం తెనాలికి వచ్చి గంజాయి బ్యాచ్ ను పరామర్శించారు. ప్రజలను వేధించే వారిని అలాగే వదిలేయాలా. బాబాయ్‌ని చంపి ఎన్ని నాటకాలు ఆడారో మీరు చూశారు. టీవీల్లో గుండెపోటు.. పోస్ట్ మార్టం తర్వాత గొడ్డలి పోటు అయింది. తెల్లారే సరికి ఆ కత్తి నా చేతిలో పెట్టి నారాసుర రక్త చరిత్ర అన్నారు. ఆ రోజే హంతకులను అరెస్టు చేయకపోవటం తప్పు. అలాంటి వ్యక్తులు రాజకీయాలకు అర్హులు కాదు. ఒకప్పుడు రౌడీ పక్కన నిలబడాలంటే రాజకీయ నాయకులు సిగ్గు పడేవారు. ఇప్పుడు రౌడీలు రాజకీయ నాయకులుగా మారారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు" అని చంద్రబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్‌లోని బాబు మోసాలు, దుర్మార్గాలు

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించిన అనంతరం.. రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు మోసాలను గుర్తుచేసేందుకే ఈ కార్యక్రమం. సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు... ఇప్పుడు సంపద ఎలా సృష్టించాలో, సూపర్ సిక్స్ హామీలు ఎలా అమలు చేయాలో చెవిలో చెప్పాలంటున్నారు!. హామీలను తేలికగా ఇచ్చినట్లే.. అంతే తేలికగా కొట్టిపారేస్తుంటారాయన. అందుకే ఏడాది కాలంలోనే చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేయాలన్న కుట్రలతో చంద్రబాబు సర్కార్ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. వైఎస్సార్‌సీపీ నేతలను, కార్యకర్తలందరినీ జైల్లో పెట్టాలన్నది చంద్రబాబు కోరిక. వైఎస్సార్ సీపీ నేతలపై దాడులు చేసి.. బాధితులపైనే హత్యాయత్నం కేసులు నమోదు చేస్తున్నారు. కానీ వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా.. చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేయలేదు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అన్ని ఆధారాలతోనే చంద్రబాబుపై కేసు నమోదు చేశాం. .. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన మంచి చాలా ఉండేది. చంద్రబాబు దుర్మార్గాలను చెబుతూ పోతే వారం రోజులు పడుతుంది. చంద్రబాబు మోసాలు, దుర్మార్గాలను గిన్నిస్ బుక్‌లోకి ఎక్కించొచ్చు. అబద్ధాలను ప్రచారంలో చంద్రబాబును మించినవారు లేరు. రాష్ట్రంలో మట్టి, ఇసుకను ఎల్లో మాఫియా మింగేస్తోంది. కూటమి నేతలు ఇళ్లకు వస్తే నిలదీయడానికి.. చంద్రబాబు మెడలు వంచడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. మన దేశంలో రీకాల్ సిస్టం లేదు.. లేకపోతే చంద్రబాబు సర్కార్‌కు పదవీ గండం ఉండేది.

.. హామీలపై ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గం. గడికోట శ్రీకాంత్ రెడ్డి పై ఎస్సోవీజీ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం దారుణం. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిత్వ హననం చేసేందుకు, ఆయన్ని లేకుండా చేసేందుకు టీడీపీ కుట్రలు చేస్తోంది. ఆయనకు ఉన్న భద్రతను తొలగించింది. పేరుకే జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత.. ఆచరణలో అమలు చేయడం లేదు.

.. సింగయ్య మృతి కేసులో జగన్‌పై కేసు నమోదు.. దుర్మార్గానికి పరాకాష్ట. ఎన్ని బెదిరింపులు వచ్చినా సత్తెనపల్లి లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని చూసేందుకు జనం పోటెత్తారు. వైఎస్ జగన్‌ను ఎంత అణచి వేయాలని చూస్తే... అంత ఎదుగుతారు. మంచి పనులు చేస్తే జనం ఆదరిస్తారన్న విషయాన్ని చంద్రబాబు గ్రహించాలి. వైఎస్ జగన్‌కు మద్దతుగా లక్షల మంది ఉన్నారు. వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వస్తే కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తాం. సూపర్ సిక్స్ పథకాలు ఎలా అమలు చేయాలో బాబు చెవిలో చెప్పాలట..!

.. హామీలను త్రికరణ శుద్ధి తో అమలు చేస్తామని చెప్పి చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాట తప్పారు. అందుకే రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. ఇంటింటికీ వచ్చే మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలను నిలదీయాలి. చంద్రబాబు మోసాలను ప్రజల్లో తీసుకెళ్లండి" అని సజ్జల పార్టీ శ్రేణులను ఉద్దేశించి పిలుపు ఇచ్చారు.

ఇంకా రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్ట్ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు చంద్రబాబు మోసాలను వివరించారు.

"టీడీపీ కూటమి గెలుపు పై ఇప్పటికీ ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయి. ఈవీఎంల అక్రమాల ద్వారా గెలిచారని ప్రజలు భావిస్తున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు సర్కార్ విఫలమైంది. చంద్రబాబు అక్రమ కేసులకు వైఎస్సార్ సీపీ నేతలు భయపడరు. నారా లోకేష్ రెడ్ బుక్‌ను ఎడమ కాలితో తన్ని ఎదిరిస్తాం. ప్రజలకు అండగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడూ ఉంటారు"

ప్రజా సమస్యలపై పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడరు?. దళిత, గిరిజన బాలికల పై అఘాయిత్యాలు జరిగితే పవన్‌కు పట్టదా?.

చంద్రబాబు మోసాలను ప్రజల్లో కి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఎన్నికల కు ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అనేక హామీలు ఇచ్చారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా హామీలను అమలు చేయలేదు. చంద్రబాబుకు తెలిసిన ఏకైక విద్య వెన్నుపోటు. అప్పుడు ఎన్టీఆర్ కు... ఇప్పుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ఘనుడు చంద్రబాబు నాయుడు. ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దే. నవరత్నాలను పకడ్బందీగా అమలు చేసి వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారు. ఇప్పుడు వైఎస్సార్ సీపీ పోరాట ఫలితంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది.

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం. టీడీపీ కూటమి పై రోజు రోజుకూ ప్రజా వ్యతిరేకత పెరుగుతోంది. టీడీపీ ఓటమి ఖాయం అని చాలా సర్వేలు వెల్లడిస్తున్నాయి. చంద్రబాబు, లోకేష్ ప్రతి రోజూ జగన్ జపం చేస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వం లో రైతులకు గిట్టుబాటు ధరలు దక్కటం లేదు. రైతులను గాలికొదిలేసి... మద్యం వ్యాపారులకు మాత్రమే చంద్రబాబు గిట్టుబాటు ధరలు కల్పించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులన్నీ అమరావతి లో ఖర్చు చేస్తున్నారు. మిగిలిన జిల్లాల అభివృద్ధిపై చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యం వహిస్తోంది.

# చంద్రబాబు వ్యాఖ్యలు.. విశ్వాసం పెంచేందుకేనా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫుల్లు కాన్ఫిడెన్స్ లో ఉన్నారు. ఆయన ఎక్కడకు వెళ్లినా ఒక మాట మాత్రం ఖచ్చితంగా చెబుతున్నారు. మళ్లీ ఆ భూతాన్ని రానివ్వనంటూ వివిధ వర్గాల వారికి హామీ ఇస్తున్నారు. అంటే జగన్ ఇక జన్మలో ముఖ్యమంత్రి కారని చంద్రబాబు ఫిక్స్ అయినట్లే కనిపిస్తుంది. తాజాగా ఫిక్కీ సమావేశంలోనూ జగన్ పేరు ఎత్తకుండా ఆ భూతాన్ని మళ్లీ రానివ్వనని, నాది హామీ అంటూ పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. కొత్త రాష్ట్రంలోనూ, నూతన రాజధానిలోనూ పెట్టుబడులు సమకూరాలంటే ఖచ్చితంగా అలాంటి హామీ ఇవ్వాల్సిందేనని, అందుకే చంద్రబాబు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండ ఉండి ఉండవచ్చు అన్న విశ్లేషణలు వినపడుతున్నాయి.. రాకుండా అడ్డుకోవడానికి చంద్రబాబు వల్ల సాధ్యం కాదు. కాకపోవచ్చు కూడా. అధికార పార్టీ అది ఏదైనా.. వైసీపీ అయినా టీడీపీ అయినా మరొకటి అయినా ప్రజలు మార్పు కోరుకుంటారు. రానివ్వకుండా ఉండేది ఓటర్లు మాత్రమేనని వైసీపీ నేతలు అంటున్నారు. చంద్రబాబు చేసే పనులను ప్రజలు గమనిస్తున్నారని, ఏడాదిలోనే ఒక ప్రభుత్వంపై ఇంతటి వ్యతిరేకత వ్యక్తమవ్వడం ఎక్కడా చూడాలేదని వైఎస్ జగన్ సాక్షాత్తూ వ్యాఖ్యానించారు. అధికార పార్టీపై సహజంగా వ్యతిరేకత ఉంటుంది. ఎంత మంచి చేసినా కొందరికే అందుతుంది. మిగిలిన వారిలో అసంతృప్తి రగులుతుంది. మరొకవైపు ఎమ్మెల్యేలపై పెరిగే అసంతృప్తి ఎన్నికల సమయానికి కాని తెలియదు.. వైసీపీ అధినేత జగన్ కూడా ఆ అసంతృప్తిని గమనించి చాలా మంది ఎమ్మెల్యేలను మొన్నటి ఎన్నికల్లో నియోజకవర్గాలనే మార్చారు. మంత్రులను కూడా వదిలిపెట్టకుండా షిఫ్ట్ చేసేశారు. అయినా అలా మార్చిన వారిలో ఎవరూ గెలవకపోవడం ఇక్కడ చూడాలి. ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును కూడా ప్రజలు బేరీజు వేసుకుంటారు. ఏపీ ఎన్నికలు పార్లమెంటు, అసెంబ్లీ ఒకేసారి జరుగుతాయి కాబట్టి తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం పనితీరు ప్రభావం కూడా కొంత పడుతుంది. అది అడ్వాంటేజిగా మరుతుందా? లేక అదే ఇబ్బందిగా తలెత్తుతుందా? అన్నది ఫలితాల తర్వాత మాత్రమే తేలుతుంది. అంతే కాని నేతల చేతుల్లో ఒకరి గెలుపును అడ్డుకోవడమంటే ఇప్పటికీ కొందరే దశాబ్దాల నుంచి ముఖ్యమంత్రులుగా చెలామణి అయ్యేవారు. తమిళనాడు వంటి రాష్ట్రంలో బీజేపీ ఇప్పటి వరకూ కాలుమోపకపోవడాన్ని కూడా ఉదహరిస్తున్నారు. అది ఎన్ని ట్రిక్కులు ప్లే చేసినా చివరకు తమిళనాడు విషయానికి వచ్చేసరికి రాజకీయంగా ఇబ్బంది పడుతుంది. అక్కడ పొత్తులు కూడా పనిచేయడం లేదు. తెలంగాణలోనూ సుదీర్ఘకాలం నుంచి చేస్తున్న పోరాటం విజయం వైపు నడవలేదు. మహారాష్ట్రలో ఒకసారి బీజేపీని కూడా కాదని అక్కడ కాంగ్రెస్ కూటమికి ప్రజలు పట్టం కట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అందుకే నేతల చేతుల్లో ఒకరి గెలుపు ఆపడం సాధ్యపడదని, అయితే ఆ మాత్రం నమ్మకం లేకపోతే ముందుకు వెళ్లలేక అలా చెప్పుకుంటూ వెళతారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. మూడు పార్టీలు కలిసినా విజయం సాధిస్తాయన్న నమ్మకం ఉండదు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత మూడు పార్టీలపై పడుతుంది. నిరుద్యోగులకు అసలైన పండగ అందరూ కార్యకర్తలకు... తెలంగాణలో వరసగా రెండు సార్లు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడోసారి కూడా తమదే విజయమని కేసీఆర్ ధీమాగా ఉన్నారు. తానే శాశ్వత ముఖ్యమంత్రి భ్రమించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలను పెద్దగా మార్పు చేయకుండానే ఎన్నికలకు వెళ్లి చేతులు కాల్చుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇక కార్యకర్తలకు అందరికీ న్యాయం జరగదు. ఏ పార్టీ అయినా కొందరికే వారి అవసరాలను తీర్చగలుగుతుంది. స్థానిక ఎమ్మెల్యేలు కూడా వేల సంఖ్యలో ఉన్న ముఖ్యమైన కార్యకర్తలను మెప్పించడం ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదు. అందుకే కార్యకర్తలు కూడా ప్రతి ఎన్నికల్లో తమ వైఖరిని మార్చుకుంటారన్న రాజకీయ విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరి భూతాన్ని రానివ్వనన్న ధైర్యం చంద్రబాబు లో రావడానికి కారణమేంటో మాత్రం తెలియదు.

## అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు కృషి

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడాశాఖామంత్రి ఎమ్.రాంప్రసాద్ రెడ్డి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని) ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. తొలుత కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు, శాప్ ఛైర్మన్‌తోపాటు శాప్ డైరెక్టర్లు జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్లుగా నియమితులైన కొవ్వాసు జగదీశ్వరి, ఇ.రజినీ, పేరం రవీంద్రనాథ్, పీబీవీఎస్ఎన్.రాజు, ఎస్.సంతోష్ కుమార్, బొమ్మినేని శివ, ఎ.రమణారావు, ఎండీ రమేష్ కుమార్‌లతో క్రీడాశాఖామంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రమాణం చేయించగా సంతకాలు చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం శాప్ డైరెక్టర్లను ఘనంగా సత్కరించారు.

**ఏపీ స్పోర్ట్స్ పాలసీ భేష్**

ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడాభివృద్ధి, యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌లో భాగంగా 2014-2019 మధ్య రూపొందించిన ప్రణాళికల ద్వారా ఆంధ్రప్రదేశ్ క్రీడారంగానికి పునాదులు పడ్డాయన్నారు. క్రీడల్లో రాజకీయాలు వద్దని, క్రీడా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత వైసీపీ నాయకులు క్రీడాస్ఫూర్తిని దెబ్బ తీసేలా రాజకీయాలను పెంచి పోషించారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీని రూపొందించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. నూతనంగా నియమితులైన డైరెక్టర్లు క్రీడలను అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పాఠశాలలోనూ క్రీడలు ఆడేందుకు వసతులు కల్పించేలా నారా లోకేష్ ప్రణాళిక రూపొందించారన్నారు. త్వరలో శాప్ ఆధ్వర్యంలో విజయవాడలో ఫెస్ట్ నిర్వహించనున్నామన్నారు. అమరావతి వేదికగా త్వరలో 2500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ రానుందని, ప్రస్తుతం స్థల పరిశీలన జరుగుతుందన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లండన్ లోని ఒలింపిక్ పార్క్ తోపాటు పెద్ద పెద్ద స్పోర్ట్స్ సిటీలను పరిశీలించేందుకు స్వయంగా వెళ్లతారని తెలిపారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి శాప్‌తో కలిసి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ పనిచేస్తుందన్నారు. 26 జిల్లాలకు క్రికెట్ గ్రౌండ్స్ తయారు చేయటమే లక్ష్యంగా ఏసీఏ పనిచేస్తుందన్నారు. అదనంగా ఏసీఏ కి వున్న నెల్లూరు, కర్నూల్ గ్రౌండ్స్ లో ఇతర క్రీడలకు కావాల్సిన విధంగా గ్రౌండ్స్ తయారు చేస్తామన్నారు. రాబోయే ఏడాదిన్నర కాలంలో ప్రతి జిల్లాలో స్టేడియాలు వుండే విధంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

**రాజకీయాలకు అతీతంగా క్రీడాభివృద్ధి**

రాజకీయాలకు తావులేకుండా కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తుందని క్రీడాశాఖామంత్రి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. 20ఏళ్లుగా క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నవారిని శాప్ డైరెక్టర్లుగా నియమించడం శుభపరిణామమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో భాగంగా రాజకీయ ప్రమేయం లేకుండా స్పోర్ట్స్ కోటా కింద 421 ఉద్యోగాలు కల్పిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో క్రీడాకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని, సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఏపీలో క్రీడల అభివృద్ధి వేగవంతమైందన్నారు. స్పోర్ట్స్ అథారిటీ, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కలిసి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. శాప్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని, క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు, పాల్గొని శాప్ డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఖ

## కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదు

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 24 గంటల పాటు గ్రీన్‌ఎనర్జీని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఉద్ఘాటించారు మంత్రి గొట్టిపాటి రవి కుమార్. రూ.14 కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో సూపర్ ఈసీబీసీ భవనాన్ని నిర్మించి ప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ భవనం 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తోందని అన్నారు. సూపర్ ఈసీబీసీ భవనంలో విద్యుత్ ఉద్యోగుల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ శిక్షణ కేంద్రం దేశంలోనే గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏపీవ్యాప్తంగా విద్యుత్ శాఖలో 180 మందికి కారుణ్య నియామకాలు చేశామని వెల్లడించారు. ఏపీలో విద్యుత్ కనెక్షన్ లేని గృహం ఉండకూడదని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని అన్నారు. మారుమూల గిరిజన తండాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

**విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలి: గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం ప్రాంతంలో ఉన్న ప్రజలంటే సీఎం చంద్రబాబుకి అత్యంత ప్రేమ అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ప్రభుత్వ సీఎస్‌ను కోరారు. భీమిలి ప్రాంతానికి టీసీఎస్, గూగుల్ ఇలా అనేక ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. హౌసింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని అన్నారు. భవిష్యత్తులో యూనిట్ ఛార్జి మరింత తగ్గొచ్చని చెప్పారు. ఈసీబీసీ భవనం తమ భీమిలి ప్రాంతంలో ఉండటం చాలా అదృష్టమని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## బాల సంరక్షణ యోజన కింద రూ.10 లక్షల ఆర్థిక సాయం

-మొదటిపేజీ తరువాయి

సుమామణి కుమార్తెకు అందేలా చర్యలు తీసుకున్నట్లు పురందేశ్వరి వివరించారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా మిగతా డబ్బులు అందించినట్లు అధికారులు వెల్లడించారు.

## కొత్త ప్లాన్‌లతో జగన్ వ్యూహాలు

-మొదటిపేజీ తరువాయి

టీం మోహిత్ రెడ్డిని విచారించనుంది. ఆ తర్వాత మిథున్ రెడ్డి అరెస్ట్ అయ్యే అవకాశాలున్నాయి. చివారఖరుగా జగన్ వైపు సిట్ చూసే అవకాశముందన్న ప్రచారం జోరుగా సాగుతుంది. మరొక వైపు ఇదే కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా ఈ కేసును సీరియస్ గా తీసుకుని మద్యం కుంభకోణం ద్వారా అందిన నిధులను మనీలాండరింగ్ చేసినట్లు కూడా ఈడీ తన కోణంలో దర్యాప్తు చేస్తుంది. మద్యం కుంభకోణంలో వచ్చిన నగదును కొంత భాగం మొన్నటి ఎన్నికలకు వినియోగించారని సిట్ దర్యాప్తులో వెల్లడయింది. నేతలను అరెస్ట్ చేసినంత మాత్రాన పార్టీ బలహీనం కాదు. అదే పార్టీ అధినేత ను కేసుల్లో ఇరికిస్తే నేతల నుంచి క్యాడర్ వరకూ భయపడే అవకాశముందని భావించి త్వరలోనే జగన్ అరెస్ట్ జరగవచ్చన్న ప్రచారం ఏపీ వ్యాప్తంగా చర్చజరుగుతుంది. దీంతో పాటు జగన్ కూడా అరెస్ట్ కావడానికి మానసికంగా సిద్ధంగానే ఉన్నారు. అందుకే ప్రతి సమావేశంలో అక్రమ కేసులు పెట్టి జైల్లో వేస్తే మూడు నాలుగు నెలల తర్వాత బెయిల్ పై బయటకు వస్తామని, భయపడేది లేదని చెబుతుండటం ఇందుకు అద్దం పడుతుంది. అందుకే జగన్ కూటమి పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంలో చంద్రబాబు సర్కార్ పై నేరుగా ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధమయ్యారని కనపడుతుంది. దాదాపు నలభై రోజుల పాటు సాగే రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫేస్టో తర్వాత మరొక కార్యక్రమంతో జనం ముందుకు వెళ్లాలని జగన్ టీం ప్లాన్ చేసుకున్నట్లు కనపడుతుంది. అందుకోసం వరసగా ఇప్పటికే వివిధ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ వారికి మద్దతుగా ఒకదాని వెంట మరొకటి కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు కనపడుతుంది. ఇప్పటికే జగన్ టీం దీనికిసంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిసింది. ఒకవేళ తాను జైలుకు వెళ్లినా నేతలు ఆ కార్యక్రమాలను అమలు చేసేలా ప్లాన్ చే?యాలని ముఖ్య నేతలకు జగన్ ఇప్పటికే సూచించినట్లు తెలిసింది.

# చంద్రన్న రైతుల పక్షపాతి





**చెరువుల్లో మట్టిని తీసుకెళ్లొచ్చు...**
**రైతులకు మంత్రి సవిత భరోసా**
**ట్రాక్టర్ రూ.3లు చెల్లిస్తే చాలు**
**అధికారులెవరూ అడ్డుకోరు...**
**రూ.59 కోట్లతో పెనుకొండలోని 26 చెరువుల అభివృద్ధి**
**రూ.3.50 కోట్లతో కాలువల్లో జంగిల్ క్లియిరెన్స్**

**అంకుశం ప్రతినిధి పెనుకొండ : జూన్ 27:** గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో రైతుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని రైతులకు అన్ని విధాల ఆదుకోవాలని అదే ప్రభుత్వ లక్ష్యమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు ఎరువు కోసం పంట పొలాలకు చెరువులోని మట్టిని తరలించుకోవొచ్చునని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ట్రాక్టర్ కు కేవలం రూ.3లు మాత్రమే చెల్లించి చెరువు మట్టిని తవ్వుకోవొచ్చునని తెలిపారు. నియోజక వర్గంలోని సాగునీటి కాలువల్లో జంగిల్ క్లియిరెన్స్, మట్టి తవ్వకాలకు రూ.3.50 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రూ.50 కోట్లతో నియోజక వర్గంలో ఉన్న 26 చెరువులను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గానికి చెందిన అయిదు మండలాల సాగునీటి సంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, అధికారులతో మంత్రి సవిత శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతు సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాయలసీమలో సాగు, తాగునీరు అందించిన ఘనత కూడా టీడీపీ ప్రభుత్వాలేనన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా డ్రిప్ ఇరిగేషన్ ను ప్రారంభించన ఘనత సీఎం చంద్రబాబునాయుడిదేనన్నారు. పంట పొలాలకు ఎరువుగా చెరువుల్లోని మట్టిని తీసుకెళ్లొచ్చునని, ఎవరూ దీన్ని అడ్డుకోరని మంత్రి సవిత స్పష్టంచేశారు. ట్రాక్టర్ కు కేవలం రూ.3లు మాత్రమే చెల్లించి చెరువులో మట్టిని తవ్వుకోవొచ్చునన్నారు.

**జంగిల్ క్లియిరెన్స్ కు రూ.3.50 కోట్లు**

నియోజక వర్గంలోని పంట కాలువల్లో జంగిల్ క్లియిరెన్స్ కు కూటమి ప్రభుత్వం రూ.3.50 కోట్లు ఇవ్వడానికి అంగీకరించిందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా రూ.50 లక్షలు ఇప్పటికే మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో పంట కాలువల్లో జంగిల్ క్లియిరెన్స్ తోపాటు నీరు సాఫీగా ప్రవహించేలా మట్టి కూడా తొలగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నిధుల వినియోగానికి జీఎస్టీకి సంబంధించి సమస్య తలెత్తిందని, కొద్దిరోజుల్లోనే సమస్య పరిష్కారమై పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

**రూ.50 కోట్లతో చెరువు అభివృద్ధి**

ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో ప్రతి నీటి బొట్టునూ రైతులకు అందజేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా పెనుకొండ నియోజక వర్గంలో 26 చెరువుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.50 కోట్లు ఇవ్వనుందన్నారు. ఈ నిధులతో చెరువులతో పాటు రిజర్వాయర్ల నుంచి చెరువులకు నీరందించే కాలువలను సైతం అభివృద్ధి చేయనున్నామన్నారు.

. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులతో అధికారులు పాల్గొన్నారు.

# అనంతనురాష్ట్రంలో ఉత్తమ జిల్లాగా చేద్దాం





**క్షేత్రస్థాయి అధికారులతో బాగా పని చేయించాలిలి**
**– : అధికారుల పనితీరు, ప్రవర్తనలో మార్పు రావాలి**
**– : ఫిర్యాదులు వస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**
**– : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 27 :** రాష్ట్రంలో అనంతపురం జిల్లా ఉత్తమ జిల్లాగా నిలవాలని, ఇందుకోసం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ప్రాథమిక కార్యక్రమాల అమలులో జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, క్షేత్రస్థాయి అధికారులతో బాగా పని చేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో సానుకూల అవగాహన (పాజిటివ్ పర్సెప్షన్) పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సకాలంలో, ప్రభావవంతంగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయా శాఖల పరిధిలో అమలు చేస్తున్న ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై చాలా సీరియస్ గా ఉన్నారన్నారు. ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సకాలంలో, మరింత ప్రభావవంతంగా అమలు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆయా కార్యక్రమాల అమలులో అధికారుల పనితీరు, ప్రవర్తనలో మార్పు రావాలన్నారు. జిల్లాలో అధికారుల ప్రవర్తన సరిగా లేదు అనేది వస్తోందని, అలా ఉండడానికి వీలు లేదన్నారు. అధికారుల వైఖరి వల్ల పలు అంశాల్లో జిల్లా ర్యాంకింగ్ తగ్గిపోతోందని, వారి ప్రవర్తన, వైఖరి మార్చుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సానుకూల అవగాహనపైన జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, జిల్లా అధికారులు చిత్తశుద్ధి చూపించాలని, పనిచేయడంలో వైఫల్యం ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో సానుకూల అవగాహన పెరిగేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేయాలని, ఫిర్యాదులు వస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల అమలులో లోతుగా దిగి సానుకూల అవగాహన శాతం పెంపొందించేలా చూడాలన్నారు. రాష్ట్రంలో అనంతపురం జిల్లా ఉత్తమ జిల్లాగా నిలవాలన్నారు. ఆయా కార్యక్రమాల అమలులో భాగంగా క్షేత్రస్థాయిలో ఫిర్యాదులు వస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, సర్వే శాఖ పరిధిలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, అధికారులు బాగా పనిచేయాలని, కిందిస్థాయి అధికారులతో కూడా బాగా పనిచేయించాలన్నారు. ప్రభుత్వం నుంచి సానుకూల అవగాహన రిపోర్ట్ వచ్చే నెల వస్తుందని, ఇందులో మంచి ఫలితాలు వచ్చేలా అధికారులు శ్రమ పెట్టి పని చేయాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు ప్రొఫార్మాలు తయారు చేయాలన్నారు. ఆయా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేసి నివేదిక అందించాలని, అందుకు అనుగుణంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

– ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, మైన్స్ ఏజి ఆదినారాయణ, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున, జిల్లా టీబి అధికారి అనుపమ జేమ్స్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, సర్వే ఏడి రూప్లానాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుజరాత్ ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడించిన కానిస్టేబుల్



**గుజరాత్.....:** గోపాల్ భాయ్ ఇటాలియా గుజరాత్ లోని సాధారణ మధ్య తరగతి రైతు కుటుంబంలో జన్మించారు. కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తూ ఉన్నతాధికారుల అవినీతిని ప్రశ్నించి ఉద్యోగానికి రాజీనామా చేశారు. తర్వాత రెవెన్యూ శాఖలో చేరారు అక్కడ అదే పరిస్థితి. అవినీతి కి వ్యతిరేకంగా అప్పటి గుజరాత్ హోంమంత్రి పై చెప్పులు విసిరి సంచలనం సృష్టించారు. తదనంతరం ఆమ్ఆద్మీ పార్టీ లో చేరి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం న్యాయవాదిగా కొనసాగుతూ అందరికీ చట్టం పట్ల అవగాహన కల్పిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఓటమి చవిచూశారు. అయితే తాజాగా ఆప్ నుండి గెలిచిన ఎమ్మెల్యే నీ బీజేపీ లో చేర్చుకోగా ఇక్కడ ఎన్నిక అనివార్యమైంది. బీజేపీ ఈ సీటు ఎలాగైనా గెలవాలని గుజరాత్ ముఖ్యమంత్రి దగ్గర నుండి సర్పంచ్ దాకా ప్రభుత్వం మొత్తం ఏకం అయినా ప్రజలు మాత్రం గోపాల్ ఇటాలియాను 17 వేల పైచీలుకు ఓట్ల మెజారిటీతో ఆశీర్వదించారు. ప్రజలకు సేవ చేయాలనే దృడ నిశ్చయంతో నాటి పోలీస్ కానిస్టేబుల్ నుండి నేడు ఎమ్మెల్యేగా ఎదిగిన గోపాల్ భాయ్ సంకల్పాన్ని అభినందించాల్సిందే..


## మాజీ సీఎం జగన్ వాహనాన్ని తనిఖీ చేసిన రవాణా శాఖ అధికారులు



గుంటూరు జిల్లా : రెంటపాళ్ల పర్యటన సందర్భంగా జగన్ వాహనం కింద పడి సింగయ్య మృతి. సింగయ్య మృతి పై కేసు నమోదు చేసిన నల్లపాడు పోలీసులు జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని జిల్లా పోలీసు కార్యాలయం లో ఉంచిన పోలీసులు ఏపీ 40 డీహెచ్ 2349 వాహనం ఫిట్ నెస్ తనిఖీ చేసిన రవాణా శాఖ అధికారులు ఎంవీఐ గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు

## శరవేగంగా తాగునీరు అందించే పనులు-

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ..
7 గ్రామాలకు నీరు అందించే తాగునీటి పథకం పనులు





**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 27 :** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో శరవేగంగా ఏడు గ్రామాలకు తాగునీటి అందించే కార్యక్రమాలు జరుగుతున్నాయిలిరాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో ఉరవకొండ పట్టణంతోపాటు మరో 7 గ్రామాలకు తాగునీరు అందించే తాగునీటి పథకం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఉరవకొండ మండలంలోని నింబగల్లు గ్రామం వద్ద ఉరవకొండ పట్టణం, మరో 7 గ్రామాలకు తాగునీరు అందించే తాగునీటి పథకం పైప్ లైన్ ఏర్పాటు కోసం ఫిల్టర్ బెడ్లు సిద్ధం చేయగా, ఇందులో ఏర్పాటు చేసేందుకు మైక్రో ఫిల్టర్స్ అక్కడ చేరుకున్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఉరవకొండ పట్టణం మరియు ఇతర గ్రామాలకు తాగునీరు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఇందులో భాగంగా అవసరమైన నిధులను విడుదల చేయించి తాగునీటి పథకం పనులను వేగవంతంగా చేపట్టేందుకు మంత్రి పయ్యావుల కేశవ్ చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా ఫిల్టర్ బెడ్లు నింబగల్లు వద్దకు చేరుకున్నాయి. త్వరలోనే ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా చేపట్టేందుకు ఆర్థిక మంత్రి ఆదేశాలతో సంబంధిత శాఖ అధికారులు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగంగా పిఏబీఆర్ డ్యాం నుంచి ఉదిరిపికొండ, ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ పట్టణానికి తాగునీటి పైప్ లైన్ పనులు పూర్తి అయి ఇప్పటికే ట్రయల్ రన్ ను అధికారులు పూర్తి చేశారు.

## మహిళలు మెచ్చిన తల్లికి వందనం పథకం!

రాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ కమతం కాటమయ్య



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 27:** రాష్ట్ర ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యం లో తల్లికి వందనం పథకం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు అనేకమంది మెచ్చుకున్నారని ధర్మవరం రాష్ట్ర టీడీపీ నాయకులు, రాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ కమతం కాటమయ్య పేర్కొన్నారు. ఈనెల 5 వతేది రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కొత్త చెరువు పర్యటన టీడీపీ నేతలు, ప్రజలు అందరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. తల్లికి వందనం పథకం ఇప్పటికే ఎంతో మంది తల్లుల ఖాతాలో జమ కావడం జరిగిందని అన్నారు. ఈ పథకం విజయవంతం కావడం విశేషం అన్నారు. అన్న మాట నిలబెట్టుకున్న చంద్రన్న అందరికీ ఆదర్శం అన్నారు.

## శాప్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన బొమ్మినేని శివ



విజయవాడ తుమ్మల కళాక్షేత్రంలో ప్రమాణ స్వీకారం చేయించిన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 27 :** విజయవాడ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవం వైభవంగా ప్రభుత్వం నిర్వహించింది పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు క్రీడాభిమానులు తరలివచ్చారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (SAAP) బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. అనంతపురం నగర తెలుగుయువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ నేడు శాప్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. శాప్ చైర్మన్ రవి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇటీవల శాప్ చైర్మన్ గా నియమితులైన అనంతపురం అర్బన్ నియోజకవర్గం తెలుగు అధ్యక్షులు బొమ్మినేని శివ నేడు ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ కేశినేని చిన్ని, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడుల సమక్షంలో సహచర డైరెక్టర్లతో కలిసి ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలను చేపట్టారు. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లకు బొమ్మినేని శివ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు.

ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి



**అంకుశం న్యూస్ నంద్యాల జూన్ 27:** నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచర్ల మండలంలోని సిమెంట్ నగర్ గ్రామం వద్ద ఉన్న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్థాయని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూరప్రకాష్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం బేతంచెర్ల మండలం సిమెంట్ నగర్ వద్ద ఉన్న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ పునఃప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిలు హాజరై, ఫ్యాక్టరీ ఉద్యోగులు, కార్మికులు, ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చొరవతో పాణ్యం సిమెంట్ పరిశ్రమ పునఃప్రారంభం అయిందని, ఈ పరిశ్రమ వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వారు పేర్కొన్నారు.

# శభాష్ అనంత ఎస్పీ జగదీష్






**3.03 కోట్లు విలువచేసే 1216 మొబైల్ ఫోన్లను బాధిత ప్రజలకు అందజేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**జిల్లా పోలీసుశాఖ అందజేసిన మొబైల్ ఫోన్లు 12,594... వీటన్నింటి విలువ సుమారు రూ 24.11 కోట్లులి**

**అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా పోలీసుశాఖ రికవరీ మొబైల్ ఫోన్ల మేళా...**

**సెల్ ఫోన్ల రికవరీలో జిల్లా ఎస్పీ జగదీష్ మార్క్**

**జిల్లా పోలీసు సేవలు పట్ల ప్రజల్లో సంతృప్తి...**

**పోయిన ఫోన్లు తిరిగి చేతికి అందడంతో బాధితుల్లో వెల్లివిరిసిన ఆనందం**

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూన్ 27:** అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ చొరవతో అనంతపురం జిల్లాలో పోలీస్ ప్రతిష్ట రోజు రోజుకి పెరుగుతుంది అనంతపురం జిల్లా ఎస్పీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా వారు చెప్పే ప్రతి సమస్యను నిదానంగా వింటూ నేరుగా వారి ముందే సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తూ ప్రజలు మన్ననలు పొందుతున్నారు జిల్లా ఎస్పీ జగదీష్ ఎక్కడ హడావిడి చేయకుండా గా ప్రచారానికి దూరంగా నిత్యం పోలీస్ ప్రతిష్టను పెంచేందుకు ప్రభుత్వ ప్రతిష్టను పెంచేందుకు పనిచేస్తున్నారు జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి జిల్లాలో ప్రజలకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఏ సమయంలో వచ్చిన ప్రజల్ని కలుస్తూ వారి బాధలను వింటూ ముందుకు కదులుతున్నారు ఇటీవల పెద్ద ఎత్తున జిల్లా ప్రజలు సెల్ ఫోన్లను పోగొట్టుకుండడంతోసెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారి కళ్ళల్లో ఆనందం చూడడానికి నిత్యం పనిచేస్తున్నారు. ఇప్పటివరకు 25 కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే సెల్ఫోన్లను పోగొట్టుకున్న ప్రజలకు తిరిగి అందించడంతో ప్రజలు ఆనందంతో పోలీసుల్ని జిల్లా ఎస్పీని అభినందించారు అనంతపురంలో వందలాదిమందికి జిల్లా ఎస్పీ చేతులమీదుగా తన సెల్ ఫోన్లు ఇంకా దొరకవు అని ఆవేదనలో ఉన్న ప్రజలకు మళ్లీ తన సెల్ ఫోన్లు పోలీస్ శాఖ ఇవ్వడంతో పోలీసులను ప్రజలు పెద్ద ఎత్తున అభినందించారు




జిల్లా ఎస్పీ పి.జగదీష్ శుక్రవారం రూ. 3.03 కోట్లు విలువ చేసే 1216 సెల్ ఫోన్లను బాధిత ప్రజలకు అందజేశారు.

జిల్లాలో ప్రజల మొబైల్ ఫోన్లు చోరీకు గురై అవి ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో రాజీపడని జిల్లా పోలీసులు

ఇప్పటి వరకు రికవరీ చేసి అందజేసిన 12,594 ఫోన్లలో దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలలోని బాధితులకు ముట్టజెప్పిన ఫోన్లు 1179... మన రాష్ట్రంలోని అనంతపురం కాకుండా మిగితా 18 జిల్లాల బాధితులకు అందజేసినవి 2,795 ... రికవరీ చేసి అందజేసిన మొబైల్ ఫోన్లు ధర రూ. 499 నుండీ రూ 1,41,000/- వరకు ఉన్నాయి 26-06-2022 వ తేదీన జిల్లా పోలీసుశాఖ చాట్ బాట్ సేవలు ప్రారంభించి చోరీకి గురైనా లేదా మిస్సయిన మొబైల్ ఫోన్ల జాడ కనుక్కొని రికవరీ చేసి ప్రజలకు అందజేయడం ప్రారంభించిన విషయం తెలిసిందే సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దని ఎస్పీ సూచన అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనండి అని ఎస్పీ జగదీష్ అన్నారు ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రదేశాలలో మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి

అపరిచితులతో ఫోన్ కొనడం వల్ల ఇటు సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు... అటు కొన్న వ్యక్తి కూడా నష్టపోతాడని గుర్తించి దూరంగా ఉండాలి. మొబైల్ ఫోన్లు తస్కరించే వారిపై ప్రత్యేక నిఘా వేసిన జిల్లా పోలీస్ ... చాట్ బాట్ సేవల ద్వారా బాధితులకు న్యాయం చేస్తున్న అనంత పోలీసులు ఫోన్ చోరీకి గురైనా మిస్ అయినా చాట్ బాట్ లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న CEIR ద్వారా నమోదు చేసుకోవాలి.

CEIR లో ఎలా నమోదు చేసుకోవచ్చో చాట్ బాట్ లో సూచనలు కూడా చేశాం. వెంటనే సిమ్, %×వీజు×% నంబర్లను బ్లాక్ చేస్తారు. దీనివల్ల సదరు మొబైల్ నంబర్ , మొబైల్ ఫోన్ లో ఉన్న విలువైన సమాచారం దుర్వినియోగం కాకుండా ఉండే వీలుంటుంది. ప్రజలు పోగొట్టుకున్న సెల్ ఫోన్లు జవాబుదారీగా అందించేందుకు కృషి చేసిన జిల్లా పోలీస్ సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు

బిల్లు లేకుండా సెల్ ఫోన్ అమ్ముతామంటు నమ్మబలికే వ్యక్తులు మరియు సెల్ ఫోన్ దుకాణాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రాంతాలలో అనుమానాస్పదంగా సంచరించే వారిపై సమీపంలోని పోలీసు స్టేషన్ కు లేదా డయల్ - 100/112 కు సమాచారం చేరవేయాలని విజ్ఞప్తి

మీ సెల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా చోరీకు గురైనా ఈకింద కనపరిచిన లింక్స్ ఓపెన్ చేసి సమాచారం పొందుపరచండి....

To report Lost/Theft Mobile Chatbot : https://bit.ly/3yjd0rm

https://www.ceir.gov.in/Request/CeirUserBlockRequestDirect.jsp సైబర్ నేరానికి గురైతే ఈక్రింది కనపరిచిన లింక్ కు లేదా టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయండి...

Cyber Crime Complaint www.cybercrime.gov.in

Dial 1930 for cyber complaints

## రోడ్డు ప్రమాదాలు జరగడానికి వీల్లేదు

తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించాలి.

: అవసరమైన చోట్ల సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి.

: రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలి

: జిల్లా ఎస్పీ పి.జగదీష్






**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 27 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో నిత్యం ప్రజలు తిరుగుతూతరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మలోలతో కలసి జిల్లా ఎస్పీ పి.జగదీష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో తరుచుగా రోడ్డు ప్రమాదాలు (బ్లాక్ స్పాట్ల) జరిగే ప్రాంతాలను సంబంధిత శాఖాధికారులు పరిశీలించి ఎందువల్ల అక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలకు గలకరణలు తెలుసుకోవాలని, అక్కడ సీసీ కెమెరాలు, స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డ్ లను ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఆటోలు, వాహనాలు ఓవర్ లోడింగ్ తో వెళ్లకుండా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. నేషనల్ హైవే, ఎన్ హెచ్ రోడ్లు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ డ్రైవింగ్ అతివేగంగా వెళ్లేవాలను గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి గ్రామ, మండల స్థాయిలో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో కమిటీ ఆదేశించిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యల వివరాలను డిటిసి సమావేశంలో వివరించారు. 2025 మే 1 నుండి జూన్ 24, 2025 వరకు, హెల్మెట్ ధరించకుండా డ్రైవింగ్ చేసే వారి పై 544 కేసులు, మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే వారిపై 749 కేసులు, డ్రైవింగ్ లైన్స్ మరియు %=జ% వాహనానికి సంబంధించి పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై 13,892 కేసులు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై 282, మొత్తం 19,982 కేసులను మోటార్ వాహన చట్ట ప్రకారంగా కేసులు బుక్ చేసి వారి నుండి రూ.56,96,885 జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ముందు, మెహఫైల్ రెస్టెంట్ ముందు, మున్సిపల్ కాంప్లెక్స్ టవర్ క్లాక్ దగ్గర పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణంలో 206 సిసి కెమరాలు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. పట్టణ పట్టణ పరిధిలో 42 నేషనల్ హైవే సంబంధించి సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ సర్కిల్ వద్ద రోడ్డు పనులు పూర్తి చేయడం జరిగిందని సంబంధిత శాఖ అధికారి వివరించారు. ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, డిటిసి వీర్రాజు, పిడి నేషనల్ హైవే తరుణ్, ఎస్ఈ పంచాయతీరాజ్ జహీర్ అస్లాం, ఆర్ఎం ఏపీఎస్ఆర్టీసీ సుమంత్, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కృషి చేద్దాం





**"దిశా" సమీక్ష సమావేశంలో ఎంపీ, కమిటీ చైర్‌పర్సన్ బి. కె. పార్థసారథి**

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, జూన్ 27 :** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని హిందూపురం పార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) చైర్‌పర్సన్ బి. కె. పార్థసారథి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్, దిశా మెంబర్ సెక్రెటరీ టి.ఎస్.చేతన్ ఆధ్వర్యంలో దిశా చైర్ పర్సన్, హిందూపురం ఎంపీ బి.కె.పార్థసారథి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమా వేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు పల్లె సింధురా రెడ్డి, కందికుంట వెంకటప్రసాద్, ఎమ్మెస్ రాజు హాజరయ్యారు. ఈ సమావేశంలో వ్యవసాయ, మత్సశాఖ, హౌసింగ్, పెన్షన్లు, జాతీయ రహదారుల నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ముందుగా దిశా చైర్ పర్సన్, హిందూపురం ఎంపీ బి.కె.పార్థసారథి మాట్లాడుతూ.... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం కార్యక్రమం ద్వారా దాదాపు 67 లక్షల మంది విద్యార్థులు లబ్దిపొందారు. ఈ పథకం కింద ప్రభుత్వం తల్లులకు ఆర్థిక సహాయం అందించింది. అయితే, కొన్ని సాంకేతిక లోపాల వల్ల కొంతమంది లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకపోయాయి. ఇందుకు ప్రధాన కారణం, గత ప్రభుత్వంలో చేపట్టిన భూ సర్వేలో ఏర్పడిన లోపాలే. ఈ లోపాలను సరిచేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల లబ్ధిని పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు

సీజన్ వస్తుందని రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా రాయితి విత్తనాలను అందిస్తున్నారా అని ఎంపీ అడుగగా, 64 వేల క్వింటాల వేరుశెనగ రాయితీ విత్తనాలను ప్రభుత్వం కేటాయించిందని, ఇప్పటి వరకు 50 వేల క్విన్తాళ్లను సరఫరా చేశాం. ఇబ్బందులు లేవు. అర్హులైన వారికి అందించాలని ఎంపీ అన్నారు.

గతంలో అనర్హులైన వారికి పెన్షన్లు ఇచ్చారు. దీనిపై సమగ్ర విచారణ చేసి అనర్హులైన వారిని తొలగించాలని, వారి స్థానంలో అర్హులైన వారిని గుర్తించి వారికి పెన్షన్స్ ఇవ్వాలన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి పెన్షన్స్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కాగా జిల్లాకు 3095 కొత్త పెన్షన్స్ మంజూరయ్యాయని అధికారులు అన్నారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ... ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశా కమిటీ సమావేశం అవుతుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అమలవుతున్న పథకాలు ఏ విధంగా అమలు




అవుతున్నాయి వాటిలో లోపాలు ఉంటే ఏ విధంగా వాటిని పరిష్కరించుకొని ప్రజలకు అందించాలని ఈ కమిటీ ఏర్పాటు అయిందని తెలిపారు.

ఈ సమావేశంలో దిశా కమిటీ సభ్యులతో పాటు డి ఆర్ డి ఏ పిడి నర్సయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్, విద్యుత్, గృహ నిర్మాణం, జిల్లా పౌరసరఫరాలు, మత్స్యశాఖ, తదితర జిల్లా అధికారులు, ఎంపిపీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్లను పరిశీలించిన సత్య సాయి జిల్లా కలెక్టర్ టి. ఎస్.చేతన్.

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 27:** ధర్మవరం పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో గల ఎన్నికలకు సంబంధించినటువంటి ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ టి. ఎస్.చేతన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈవీఎం గోడౌన్లకు భద్రత విషయంలో నిర్లక్ష్యం ఉండరాదని సూచించారు. సంబంధిత అధికారులు అప్పుడప్పుడు ఆకస్మికంగా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తాసిల్దార్ సురేష్ బాబు, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వో వి. రవి శేఖర్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## అనపర్తి నియోజకవర్గం టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న పార్టీ ఇన్చార్జి మనోజ్



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 27:** ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం సంబంధించి టిడిపి సంస్థాగత ఎన్నికలు - 2025 లో భాగంగా అనపర్తి నియోజకవర్గం టిడిపి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రాబోయే స్థానిక ఎన్నికలలో విజయం సాధించే విధంగా గ్రామాలలో బలోపేతం చేసే దిశగా గ్రామ కమిటీలు, బూత్ లెవెల్ కన్వీనర్, కో కన్వీనర్ లను నియమించడం కోసం పరిశీలకుల ఆధ్వర్యంలో సమావేశం కావడం జరిగింది. టిడిపి గ్రామ శాఖ కమిటీలలో అధ్యక్షులు గా ఓసి ని నియమిస్తే, ఎస్సీ లేదా బిసి ని ఉపాధ్యక్షులు లేదా ప్రధాన కార్యదర్శి లుగా నియామకం చేయాలని పార్టీ ఆదేశించడం జరిగింది. ఆ విధంగానే నియామకం చేయడం జరుగుతుంది. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలుగుదేశం పార్టీ గ్రౌండ్ లెవెల్ లో క్యాడర్ ఉన్న పార్టీ.బూత్ లెవెల్ లో ఉన్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం,గ్రామ శాఖ, బూత్ లెవెల్ కన్వీనర్, కో కన్వీనర్ లను నియామకం చేయడం జరుగుతుంది. అనపర్తి నియోజకవర్గం పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ ...చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ,పురందేశ్వరి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా ముందుకు సాగడం జరుగుతుంది.ఈరోజు టిడిపి సంస్థాగత ఎన్నికలలో భాగంగా నన్ను పరిశీలకుడిగా అనపర్తి నియోజకవరర్గానికి నియమించడం జరిగింది. యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి నియోజకవర్గం టిడిపి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సంస్థాగత ఎన్నికల నిర్వహణ, బూత్ లెవెల్ లో పార్టీ ని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని దిశ నిర్దేశం చేయడం జరిగింది.త్వరలోనే కమిటీలను పూర్తి చేసి పార్టీకి పంపించడం జరుగుతుందన్న అనపర్తి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు,మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు నాదెండ్ల శ్రీరామ్ చౌదరి,నాలుగు మండలాల టిడిపి పరిశీలకులు అంద్రు అనిల్,రొంగల సత్యనారాయణ,లంక సత్యనారాయణ, టి. సత్యనారాయణ, అనపర్తి నియోజకవర్గం టీడీపీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.